# కాశ్మీర్ లో ప్రణయం

రచన :
శ్రీ. కలగర్ల నరసింహామూర్తి.

'జాగ్రత్తండోయ్! కాస్త కుడివైపుకు తెడ్డు వెయ్యండి, లేని పక్షంలో మీ పడవ తిన్నగా వచ్చి నా పడవకు తగలగలదు' అంటూ రమేష్ బిగ్గరగా కేకలువేసి చప్పట్లు చరిచాడు.

భూలోక స్వర్గమైన కాశ్మీర్ లోని శ్రీనగరం డాల్ సరస్సుపైన, ఒక సుప్రభాతాన రమేష్ పూర్తిగా టిఫిను పుచ్చుకొని చిన్న పడవలో అలా కులాసాగా విహరిస్తున్నాడు. సరిగ్గా ఎదురుగా వస్తున్న ఇంకొక పడవ రమేష్ పడవను ఢీకొనబోయింది. ఆ పడవను ఒక యువతి నడిపిస్తూఉంది.

రమేష్ కేకలు విన్న ఆ అమ్మాయ్ తొందరగా తన పడవను కుడివైపుకు మళ్ళించి 'థ్యాంక్స్' నాకీ పడవను నడపటం సరిగ్గా చేతగాదు. అందువల్లనే పొరపాటయింది అంది. ఆ అమ్మాయిపేరు అమృత. అమృత స్వతహాగా చక్కని చుక్క మాత్రమేగాక, ఆ అందానికి తగ్గ దుస్తులు ధరించడంవల్ల మరింత ఆకర్షణీయంగాను, చలాకీగానూ కనిపిస్తూ ఉంది.

'దానికేం లెండి! అన్నట్టు మీా రెక్కడుంటున్నారు?' నేను 'ముంతాజ్'లోఉన్నాను అన్నాడు రమేష్.

'అంటే ఆ తెల్లరంగు వెయ్యబడిన హౌస్ బోట్ (ఇల్లులా నీటిమీద ఉండే పడవ)లోనా మీరుండేది?' అని ప్రశ్నించి అమృత.

'ఆ! అదేనండీ. మీా రెండులో ఉంటున్నారు?' అన్నాడు రమేష్.

'మీాబోటు ప్రక్కనే ఉన్న 'షాజహాన్' హౌస్ బోటులోనే మే ముంటున్నాం. నిన్న సాయంకాలమే మేము ఇక్కడకు వచ్చామండీ!' అంది అమృత.

'మీరు మా వారిగింటివారుగా రావడం, నా కెంతో సంతోషంగా ఉందండీ!' అన్నాడు రమేష్.

'మీరు మా పడవలోనికి వచ్చి, ఒకసారి మా అన్నయ్యను కలుసుకుంటే చాలాసంతోషిస్తాను' అంది అమృత.

'తప్పకుండా వచ్చి, మీా అన్నగారిని కలుసుకుంటానండీ?' అన్నాడు రమేష్.

ఆ తర్వాత ఆ రెండు పడవలు తిన్నగా వెళ్ళి షాజహాన్ హౌస్ బోటు దగ్గర ఆగినాయ్. అమృత అన్నగారైన అర్జున్ సింగ్, సుమారు రమేష్ ఈడుగలవాడే వచ్చి, వారిద్దరినీ పడవలోనికి ఆహ్వానించాడు.

అది మే నెలలోని ఒకదినం. ఆకాశం నిర్మలంగా ఉంది. డాల్ సరస్సు చుట్టుపక్కలా, పచ్చనిచెట్లు నేత్రానందంగా కనిపిస్తున్నాయ్. దూరాన ఉన్న, కొండలు మంచుతో కప్పబడి వాటిపై సూర్యకాంతి ప్రసరిస్తూఉండగా, భూలోక స్వర్గమైన కాశ్మీర్ ప్రకృతి సౌందర్యానికి మెరుగులు దిద్దుతున్నాయ్.

ఒక్క గంటలో రమేష్, అర్జున్ సింగ్ ప్రాణమిత్రులైపోయారు. అమృత కూడా వారిద్దరితో కలసిపోయింది. కాశ్మీర్ లో తమ

నెలవంతా ఎలా గడపాలో, ఆ ముగ్గురూ చాలాసేపు చర్చించుకున్నారు. ఆ తర్వాత రమేష్, ఆ అన్నా చెల్లెళ్ళవద్ద సెలవు తీసుకొని తన హౌస్‌బోటులోనికి వెళ్ళిపోయాడు.

రమేష్ పాతికేళ్ళ యువకుడు. తండ్రి లక్షాధికారి. ఆ డబ్బు, వ్యాపారం పూర్తిగా రమేష్‌కు అప్పగించి, తండ్రి కొద్దినెలలక్రితమే చనిపోయాడు. రమేష్ ఢిల్లీ యూనివర్సిటీలో కామర్స్ డిగ్రీ పుచ్చుకున్నాడు. అభ్యుదయ భావాలు కలవాడు. ప్రకృతి సౌందర్యానికి నిలయమై, హృదయాన్ని ఉఱ్ఱూతలూగించే మనోహరమైన కాశ్మీర్‌ను దర్శించడం ఇదే అతనికి తొలిసారి.

ఆ సాయంకాలం ఆ ముగ్గురూ టీ త్రాగి, ఒక చిన్నపడవలో చాలాసేపు డాల్ సరస్సుపై ఇటూ అటూ విహరించారు. ఇంతలో చీకటి పడింది. ఆ మర్నాడు ముగ్గురూ కలసి, కాశ్మీర్‌లో ప్రకృతి సౌందర్యానికి నిలయమైన అనేక స్థలాలకు వెళ్దామనుకున్నారు. అందుకు ప్రారంభోత్సవంగా, మొట్టమొదట శ్రీనగర్‌లోని, నెహ్రూ పార్కును, నిషత్, షాలీమార్ పార్కులను చూద్దామనుకున్నారు;

'ఇంకా మీరెన్నిరోజులు కాశ్మీర్‌లో ఉండబోతున్నారు?' అని అర్జున్ సింగ్ రమేష్‌ను ప్రశ్నించాడు.

'మిస్టర్ సింగ్! వ్యాపారమంటే విసుగెత్తింది. అందుకే నెలరోజులు ఆ వ్యాపారం గొడవలు మరచిపోయి, హాయిగా కాశ్మీర్‌లో గడపాలనుకుంటున్నాను' అన్నాడు రమేష్ నవ్వుతూ.

'కానీ నా సెలవు చాలా తక్కువండీ! ఇంకో వారం రోజుల్లో, నేను వెళ్ళి నా డ్యూటీలో జాయిన్ కావాలి. నా మట్టుకు నాకు, ఇంకా ఎన్నో రోజులు కాశ్మీర్‌లో గడపాలని ఎంతో అభిలాషగా ఉంది, కానీ ఏం చేస్తాం? జీతాలకు జీవితాలు అమ్ముకున్న బ్రతుకులు మావి' అంటూ విచారంగా నవ్వాడు అర్జున్ సింగ్.

EVEREST
Cotton Banians
TRADE EKC MARK
THE HALL MARK of INDIAN EFFICIENCY
MANUFACTURERS
EVEREST KNITTING COMPANY
UTTUKULI ROAD, TIRUPUR, S.I.

ప్రపంచములో అతి ఎత్తైన శిఖరం ఎవరెస్టు శిఖరం!!
బనియన్లకెల్లా అత్యుత్తమమైనది...
"ఎవరెస్టు" బనియన్లు
అందానికీ - మన్నికకూ, పేరొందినది.
ఎవరెస్టు నిట్టింగ్ కంపెని.,
తిరుపూరు (S.I.)

మా ఖాతాదారులకూ
శ్రేయోభిలాషులకూ
దీపావళి
అభినందనలు !!

KPS
PRODUCTION.

ఫోన్ నెం :—3157
తంతి :
"KEPEEYES"

TRADE MARK REGISTERED No. 184221

ఇండియా అంతటనూ కోరునట్టి — అత్యధికంగా విక్రయింపబడునవి.

మా చేనేత వస్త్రములే!!

వ్యవసాయధారులు, మిల్లు కార్మికులు, మరియు పురజనులు, మా 'కే. పి. యస్'
తువాళ్ళను, నెప్‌కిన్సులను, దుప్పట్లను, పంచలను, టర్కి–టవల్సులను,
మాత్రమే కొని, ఉపయోగించెదరు.

అందరి ఆదరాభిమానాలనే ఎల్లప్పుడూ కోరే

తమ అభిమాన పాత్రుడు,

కె. పి. సుబ్బయ్య.

చేనేత వస్త్రాలను తయారుచేసేవారు, ఎగుమతిదార్లు]

నెల్లూరు P. B. No. 27 మదురై-2. (S.I)

'పోనీ అన్నయ్యా! మరి కొన్ని రోజులు సెలవు పొడిగించకూడదా?' అని ప్రశ్నించింది అమృత.

'అబ్బే వీలులేదమ్మా! అలా వీలుంటే, ఇంకో ఆలోచన లేకుండా నేనే సెలవు పొడిగించేవాణ్ణి!' అన్నాడు అర్జున్ సింగ్.

ఆ తర్వాత ఒకనాడు ఆ ముగ్గురూ కలసి లీడర్ నది దగ్గరనున్న పహల్‌గామ్ లోయను చూడటానికి వెళ్ళారు. ఆ లోయ మనోహరమైన ప్రకృతి సౌందర్యానికి పెట్టింది పేరు. అక్కడ హోటల్ వాళ్ళకు వసతి లభించని కారణంగా, అర్జున్ సింగ్ ఒక పెద్ద టెంటును అద్దెకు తీసుకున్నాడు.

ఆ మర్నాడు ముగ్గురూ, మూడు చిన్న గుర్రాలను అద్దెకు తీసుకొని, అక్కడకు ఇరవై ఎనిమిది మైళ్ళ దూరంలో నున్న అమర్‌నాథ్ గృహను చూడానికి బయలుదేరారు. తోవలో, సముద్రమట్టానికి 9500 అడుగుల ఎత్తులో గల 'చందన్‌వారి'ని చూసారు. అక్కడే వారు మొట్టమొదట ప్రపంచ ప్రసిద్ధమైన మంచువంతెనను సందర్శించారు. ఆ మంచువంతెన అడుగున లీడర్ నది, విపరీతమైన వేగంతో చిన్న కెరటాలతో ప్రవహిస్తూ ఉంది. ఎంతో ఉత్సాహంతో అక్కడకు వచ్చే మిగతా యాత్రీకు

లకు మల్లే, ఆ ముగ్గురూకూడా, ఆ అందమైన పరికరాలను చూస్తూ తమ్ము తాము మరచి పోయారు. ఆ తర్వాత అమర్‌నాథ్ గృహను కూడా దర్శించడానికి వెళ్లుతుండగా, త్రోవలో 'శేష్‌నాగ్' నది దగ్గర్లో, అమృత తన గుఱ్ఱం మీదనుండి జారి, దురదృష్టవశాత్తు మంచు ప్రదేశంమీద పడిపోయింది. ఆమె కుడచేతికి కాస్తా గట్టిదెబ్బ తగిలి, చెయ్యి బెణికింది.

'నేను నిలబడలేకపోతున్నా నన్నయ్యా! కాస్తా నీ చెయ్యి ఆసరా ఇయ్యి. లేచి నిలుచుంటాను' అంది అమృత బాధతో మూలుగుతూ.

కెప్టెన్‌సింగ్ తొందరగా వెళ్ళాడు. రమేష్ కూడా అతనిని అనుసరించాడు. ఇద్దరూ కలసి ఆమెను చెరోవైపూ పట్టుకొని మెల్లగా లేవనెత్తారు అమృత అతి కష్టంమీద నిలబడ గలిగింది.

'నేను ఈ బాధతో, అమర్‌నాథ్ గృహ వరకూ, మీతో ప్రయాణం చెయ్యలేమో నని భయంగా ఉందన్నయ్యా! నేను తిరిగి 'పహల్‌గాం' వెళ్ళిపోతాను అంది అమృత విచారంగా.

'భయపడకు చెల్లాయ్! మే మిద్దరం ఉన్నాంగా! గృహచూసి, అంతా కలిసే 'పహల్‌గాం వెళ్ళిపోదాం!' అన్నాడు సింగ్ చెల్లెలును ఊరడిస్తూ.

'మెల్లగా అమెను గుఱ్ఱంవద్దకు నడిపించుకొని వెళ్ళి, రమేష్, సింగ్ ఇద్దరూ కలసి జాగ్రత్తగా అమృతను గుఱ్ఱంమీద కూర్చోబెట్టారు. ఎలాగైతేనేం, అమర్‌నాథ్ గృహను చూడ్డం ముగిసింది. అంతా కలసి ఆ సాయంకాలం పహల్‌గాంకు తిరిగి వచ్చేసారు.

టెంటుకు తిరిగి వచ్చేటప్పటికి అర్జున్ సింగ్ కొరకు ఒక టెలిగ్రాం, టెంట్‌లో ఎదురుచూస్తూ ఉంది. అర్జంటుగా, రెండు రోజుల్లో రావాలని. ఆర్మీయూనిట్ నుంచి వచ్చిన టెలిగ్రాం అది. ఒక లోకల్ డాక్టరే వచ్చి అమృతకు కట్లుకట్టి, నాలుగైదురోజులు తిరక్కుండా విశ్రాంతి తీసుకోవాలని సలహా ఇచ్చాడు.

'మిస్టర్ రమేష్! ఇప్పుడు మీరొక్కరే నా ప్రాణస్నేహితులు. నే నిప్పుడు అమృతను వదలివెళ్ళక తప్పదు. అమృతను మీ దగ్గర వదలి వెళుతున్నాను. ఆమె మంచి చెడ్డలను మీకే అప్పగిస్తున్నాను. ఇలా మీకు శ్రమ కలిగిస్తున్నందుకు నన్ను క్షమించండి!' అన్నాడు అర్జున్‌సింగ్ ప్రాదేయపూర్వకంగా.

'మీరేం చింతించకండి మిస్టర్ సింగ్! నా శాయశక్తులా కష్టపడి మీ చెల్లెలి ఆరోగ్యాన్ని బాగుచేసే బాధ్యత, నాదీ! ఆమె ఆరోగ్యవంతురాలై, ప్రయాణం చెయ్యడానికి డాక్టర్ అనుమతించగానే, ఆమెను విమానంలో, శ్రీనగర్‌నుండి ఢిల్లీకి తీసుకువచ్చి మీకు అప్పగిస్తాను. మరేం భయపడకండి మిస్టర్ సింగ్!' అంటూ ధైర్యమిచ్చాడు రమేష్. ఆ తర్వాత సింగ్ ఢిల్లీ వెళ్ళిపోయాడు.

రమేష్ మంచితనం, అతను తనకు చేస్తున్న సేవను చూచి అమృత హృదయం విశ్వాసంతో నిండిపోయింది. ఆ తర్వాత రమేష్, అమృతలు చాలా చేరువైపోయారు.

# For 1963

PICTORIAL PHOTO-OFFSET CALENDARS!
VERY HIGH QUALITY OFFERED AT RIGHT PRICE :

*PLEASE CONTACT :*

## THE ORIENT LITHO PRESS

**P. B. No. 17 : : SIVAKASI. *(S. I.)***

**( CORRESPONDENCE IN ENGLISH )**


అమృతకు పరిచర్యలు చెయ్యడానికి, ముఖ్యంగా రాత్రివేళల్లో ఆమెకు కావలసి వస్తువులను అందివ్వడానికి, రమేష్ అమృతకోసం ఒక పరిచారికను కూడా నియమించాడు. నాలుగు రోజులతర్వాత డాక్టరు అమృతను పరీక్షించి ఇప్పుడామెకు పూర్తిగా నెమ్మదించిందని, ఆ మర్నాటి ఉదయం ఆమెను ఢిల్లీకి తీసుకువెళ్ళవచ్చునీ అన్నాడు.

ఆరాత్రి నిండు చంద్రుడు, పండు వెన్నెలను భూలోకస్వర్గమైన కాశ్మీర్‌పై ప్రశరింపజేస్తున్నాడు. డాల్ సరస్సుపైనుండి చల్లనిగాలి మెల్లగా వీస్తూఉంది. ఆరుబయట, వెన్నెల్లో విందును ఏర్పాటుచేసి, అమృత, రమేష్‌ను విందుకు ఆహ్వానించి, తన కృతజ్ఞతను తెలుపుకుంది. ఆనాడు పాలమీగడ రంగు సిల్కుచీర కట్టుకుంది అమృత. దానికి తగిన చోళీ ధరించింది. తలనిండా గులాబీలు తురుముకొని, చక్కని కళ్ళకు ఘుర్మా రాసుకుంది. అసలే అందాల రాణియైన అమృత, ఆ అలంకారాలతో, ఆ పండు వెన్నెలలో మరింత సొగసుగా, యువ హృదయాలకు మత్తెక్కించేరీతిగా మెరిసిపోతూఉంది. వేయి అందాలు ఆమె వదనంలో వికసించగా, ఆ ముగ్ధమనోహరమూర్తి, ఆ రాత్రివేళ, ఏ దేవలోకంనుండో భూలోకానికి దిగివచ్చిన అందాల మోహినిలా, కలలోని సుందరిలా కనిపించింది రమేష్‌కు. ఆమె తీయని చూపులో, ఏదో తెలియని కమ్మని హాయి

కనిపించింది. ఆ మంచు శిఖరాల పరిసరాల్లో లీడర్ నది ఒడ్డున వినిపిస్తున్న నీటి గలగలల కమ్మని సంగీత సామ్రాజ్యంలో నిర్మించబడిన ప్రణయలోకంలోని మాధుర్యానికి తట్టుకోలేకపోయాడు రమేష్.

ఒక్క–క్షణం అతడు మంచి చెడ్డల్ని మరచిపోయాడు. ఆవేశంతో అమృతను గట్టిగా కౌగలించుకున్నాడు. ఆమె వదనాన్ని తనివితీరా చుంభించాడు. సిగ్గుతో అమృత కళ్ళు మూసుకుంది. ఆక్షణంలో, అతనిని అడ్డుపెట్టగల శక్తి ఆమెకు లేకపోయింది. మెల్లగా అతని హృదయంపై వాలిపోయింది.

మెల్లగా ఆమె వదనాన్ని పైకెత్తి, ఆమె కళ్ళలోనికి చూస్తూ ''అమృతా! ముఖ్యమైన నా స్వంత విషయమొకటి నీకు చెప్పనా!'' అన్నాడు నవ్వుతూ. ''చెప్పండీ!'' అంది అమృత.

''నా నిజజీవితంలోనికి, ఇప్పుడే ప్రవేశించాను అమృతా! నన్ను నీ జీవిత భాగస్వామిగా అంగీకరించి, నన్ను తరింపజేయగలవా!'' అన్నాడు రమేష్.

అమృత తృళ్ళిపడి, అతని కౌగిలినుండి తప్పించుకొని దూరంగా జరిగి కూర్చుంది. ఆమె కళ్ళల్లో అశ్రువులు మెరవటం ఆ వెన్నెల్లో స్పష్టంగా కనిపించింది రమేషుకు. అంతవరకూ అంగీకరించి, అంతలోనే ఆమె తనకు ఎందుకు దూరంగా జరిగిపోయిందో రమేషుకు అర్థంకాలేదు.

''నన్ను క్షమించండి రమేష్. మీవంటి ఉత్తములకు భార్యను కాగలిగే అదృష్టానికి నేను నోచుకోలేదు. నేను మిమ్మల్ని వివాహం చేసుకోవడం అసాధ్యం. నా వివాహం ఇంకొకరితో నిశ్చయమైపోయింది ఫ్రెండ్!'' అంది అమృత. అలా అంటూ–ఉంటే ఆమె కంఠం వణుకుతూ ఉంది.

రమేష్ మౌనం దాల్చాడు. తిరిగి అమృత చెప్పసాగింది.

''అదంతా విచిత్రంగా జరిగింది రమేష్. మేమిద్దరం చిన్నపిల్లలుగా ఉన్నప్పుడే అతని తండ్రి, నా తండ్రిదగ్గర వచనం పుచ్చుకున్నాడు. నన్ను అతని కుమారునికిచ్చి పెళ్ళి చెయ్యడానికి అంగీకరించాడు. ఆవిధంగా మా ఇద్దరి వివాహం నిశ్చయమైపోయింది. ఇప్పుడు నా తండ్రిగానీ, అతని తండ్రిగానీ ఈలోకంలో లేరు. కానీ వాళ్ళిద్దరి వాగ్దానాల మూలంగా, నేను అతనిని వివాహం చేసుకోవాలి. అతను ఆర్మీలో పెద్దపదవిలో ఉన్నాడు'' అంటూ ముగించింది అమృత.

రమేషుకు పరిస్థితంతా ఇప్పుడు పూర్తిగా అర్థమయింది. తన తొలి ప్రేమ పుష్పం ఈవిధంగా వాడి, నేలరాలి, మట్టిలో కలసిపోవడం కేవలం తన దురదృష్టమనుకున్నాడు. ఆ మర్నాడు అతను విమానంలో అమృతను ఢిల్లీకి తీసుకొని వెళ్ళి, సింగుకు అప్పగించి, తన కర్తవ్యాన్ని పూర్తిగా పాటించాడు. ఆ తర్వాత, అతను అమృతను కలుసుకోలేదు. కాష్మీర్‌లో అమృతతో గడిపిన మధుర ఘడియల్ని, చల్లని వెన్నెలరాత్రిని పూర్తిగా మరచిపోడానికి ప్రయత్నిస్తూ, పూర్తిగా వ్యాపారంలో మునిగిపోయాడు. కానీ అక

స్మాత్తుగా, అతని కంటిముందు నవ్వుతున్న అమృత తళుక్కున మెరిసేది. తను అమృతను మరచిపోలేనని, అలా చెయ్యడం తనకు సాధ్యంకాదని, రమేషు పూర్తిగా తెలుసుకున్నాడు. తను ఎంతగా వ్యాపారంలో మునిగిపోయినా, తన హృదయంలో శాశ్వతంగా ముద్రింపబడిన అమృతను తొలగించుకోవటం సాధ్యంకాదనిపించింది. అతనిలోని నెమ్మది, మంచితనం మెల్లమెల్లగా మాయమవుతున్నాయ్. వాటి స్థానాన్ని చికాకు, కోపం ఆక్రమించాయి. ఇప్పుడతడు ప్రతీ చిన్న తప్పుకుకూడా, తన ఆఫీసులోని గుమస్తాల మీద ఆఫీసర్లమీద విపరీతంగా విసుక్కోవడం ప్రారంభించాడు. రాత్రివేళ నిద్రపోతూ ఉంటే ఏవేవో విషయాలు...పాల్‌గాం నది ఒడ్డునగల టెంటు సమీపంలో, చల్లని వెన్నెల రాత్రిలో, అమృతను కౌగలించుకొని, ముద్దుపెట్టుకొని ఆమె కళ్లల్లో తన కండ్లను చేర్చి మాట్లాడుతూ...కాష్మీర్‌లోనివి జ్ఞాపకంవచ్చి, అతనిని కలవరపెట్టేవి. అంతటితో అతని నిద్రచెడిపోయేది. ఆవిధంగా అతని ఆరోగ్యం చెడిపోవడం ప్రారంభమయింది. లోలోన కుమిలిపోతూ, అతడు బాగా చిక్కిపోయాడు. అతడెందుకలా మారిపోయాడో, ఎవ్వరికీ అర్థంకాలేదు.

ఒక సాయంకాలం అతడు ఆఫీసునుండి తిరిగివచ్చి, ఒంటరిగా డ్రాయింగ్ రూంలో కూర్చున్నాడు. నౌఖరు తెచ్చిన 'టీ' అలానే

Jaga
షర్టులకు, బుష్‌షర్టులకు, కోట్లకు, ఫాంట్‌లకు
అత్యుత్తమమైన
ప్లాస్టిక్ బొత్తాములు
*ఎప్పుడూ నిలిచే రంగులు.
*మనోహరమైన ఆకృతి.
*చౌక అయినవి. చాలాకాలం మన్నేవి.
JBI
JAGA BUTTON Industries Ltd.
COIMBATORE
హైదరాబాద్ మరియు తెలంగాణా ప్రదేశానికి ఏజెంట్లు : ప్రభాకర్ ఏజెన్సీస్, విజయవాడ.
ఇతర ఆంధ్రప్రదేశానికి ఏజెంట్లు : విజయా ఏజెన్సీ, విజయవాడ.

పోయిందిగానీ అతడు టీ త్రాగలేదు. అకస్మాత్తుగా గదిలోని టెలిఫోను మ్రోగింది. అతడు రిసీవరు అందుకోగానే, అవతలినుండి మాట్లాడుతున్న సింగ్ కంఠం వినిపించింది.

"హలో మిస్టర్ రమేష్! నీతో చాలా ముఖ్యమైన విషయం మాట్లాడాలి. నేను నీదగ్గరికే వస్తున్నాను. ఇంట్లోనే ఉండు. కొద్ది నిమిషాల్లోనే నీదగ్గరకువచ్చి, ఒక శుభవార్తను చెబుతాను" అన్నాడు సింగ్ ఫోనులో.

కెప్టెన్ సింగ్, తన ఇంటికి ఎందుకు వస్తానన్నాడో, అర్థంకాలేదు రమేషుకు. బహుశా తన చెల్లెలు పెళ్ళికి రమ్మని ఆహ్వానించడానికి వస్తున్నాడో, ఏమో! ఆ తలంపు రాగానే, రమేషు గాయపడిన హృదయం తిరిగి కెలికినట్టయింది. నిజానికి అమృత వివాహం తొందరగా జరిగిపోతేనే మంచిది. అంతటితో ఆమె పరస్త్రీ అవుతుంది. అప్పుడామెను తాను తొందరగా మరచిపోగలడనుకున్నాడు రమేషు.

కొద్ది నిమిషాలతర్వాత, డ్రాయింగ్ రూం స్ప్రింగ్ డోర్లు తెరచుకొని, సింగ్ లోపలికి వచ్చాడు. వచ్చీరావడంతోనే ఎంతో ఆనందంతో అతడు రమేషుతో కరచలనంచేసాడు.

పట్టలేని ఆనందంతో సింగ్ గట్టిగా రమేష్‌ను కౌగలించుకొని 'నీకో మంచి తీయని వార్తను తెచ్చాను మిస్టర్ రమేష్!' అమృత నాతో జరిగిన సంగతంతా చెప్పింది. ఇప్పుడు నా చెల్లెలు, తన మొదటి వాగ్దానం నుండి పూర్తిగా విముక్తురాలయింది, 'అమృతను వివాహం చేసుకోవలసిన ఆ పెద్దమనిషి, కొద్ది రోజులక్రితమే ఇంకో యువతిని వివాహం చేసుకున్నాడు' అన్నాడు.

ఆ చల్లని తీయని వార్తను విని, రమేష్ ఆనందాశ్చర్యాలతో తన్ను తాను మరచిపోయి, ఏం మాట్లాడాలో తోచక, కొద్ది క్షణాలు మూగవాడై పోయాడు. కృతజ్ఞతతోనూ, ఆనందంతోనూ నిండిన కండ్లతో అతడు సింగ్ వంక చూసాడు.

కెప్టెన్ సింగ్ ఎంతో ఉత్సాహంతో రమేష్ బుజం తట్టి 'కంగ్రాచ్యులేషన్స్' మిస్టర్ రమేష్! నా చిట్టిచెల్లెల్ని కట్టుకొని మీ వైవాహిక జీవితాన్ని వేయి వసంతాల వెలుగుతో నింపుకోండి. పవిత్రమైన ప్రేమకు అపజయంలేదు మిస్టర్ రమేష్! మీ ప్రణయ గాథ, ఈ నగ్నసత్యాన్ని నేడు నిరూపించింది మీ పరిణయం ఈ ప్రపంచానికే ఒక ఆదర్శం కావాలని ఆశీర్వదిస్తున్నాను రమేష్! అన్నాడు.

రమేష్ చిరునవ్వు నవ్వి 'నిజం పలికారు మిస్టర్ సింగ్. అమృత నాకు దక్కింది. ఇంతటి అదృష్టానికి అర్హుడననిపించుకున్నాను. ఈ జన్మకు ఈ ఆనందం చాలు!' అన్నాడు.

బావమరదుల హాస్యాలతో, నవ్వులతో ఆ గది ప్రతిధ్వనించింది.

